


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 267 | ఏప్రిల్ 14 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335


# ఆదివాసుల కల్ప వృక్షం ఇప్ప చెట్టు




మన దునియా,మహబూబాబాద్/కొత్తగూడ:ఏప్రిల్ 13

అడవులనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నఉమ్మడి కొత్తగూడ ఏజెన్సీ ఆదివాసి గిరిజనులకు ఈ ఎండాకాలంలో ఉపాధి కల్పిస్తోంది ఇప్పపువ్వు. దట్టమైన అడవుల్లో మండుటెండలను కూడా లెక్క చేయకుండా చెట్టు చెట్టుకు తిరిగి సేకరించిన ఇప్పపువ్వును అమ్మి జీవనం సాగిస్తారు. ఆకలేస్తే ఇది ఆహారంగా ఉపయోగపడుతుంది. అడవి నుండి తమ ఆహారపు అవసరాలు తీర్చుకోగలిగిన కాలంలో కామధేనువులా, కల్పతరువులా నిలిచిన వృక్షం ఇప్పచెట్టు. ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు, పూజా పురస్కారాల్లో, పండుగలు పబ్బాల్లో ఇప్ప చెట్టుకు ఎంతో ప్రాధాన్యమిస్తారు. అయితే ఇప్పచెట్టు,ఇప్పపువ్వుతో ఆదివాసీలకు ఉన్న ఉపయోగాలు, ప్రయోజనాలు ఇన్నని చెప్పలేము. అయితే అసెంబ్లీలో ఇప్పపువ్వు, దాని ప్రొడక్ట్స్ గురించి ఎమ్మెల్యే అనిరుధ్ చెప్పిన మాటలు. ఇది సారా మాత్రమే కాదు.. అంతకు మించి అన్న చర్చ ట్రెండింగ్ లోకి వచ్చింది. ఇప్ప పువ్వు ప్రొడక్ట్స్ పై అంతటా ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు అడవిలో రాలిపోయి, కేవలం సారా తయారీకే పరిమితమైన ఇప్ప పువ్వు.. ఇవాళ ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. అడవి తల్లి అందించిన అక్షయ పాత్ర. గిరిజనుల పాలిట కల్పవృక్షమిది.

(మిగతా 2వ పేజీలో..)

నాటు సారా నుంచి సూపర్ ఫుడ్ వరకుడ ఇప్పపువ్వు

ఆదివాసీల ఆచార, ఆహార, ఆర్థిక వ్యవస్థతో పెనవేసుకున్న జీవనాధారం ఇప్పపువ్వు. అందుకే ఇప్ప చెట్టును

**నాటు సారా నుంచి సూపర్ ఫుడ్ వరకు ఇప్పపువ్వు**

**గిరిజన విద్యార్థినులకు శక్తి ఆహారం**

**ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్..**

## డీ లిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం: సీఎం రేవంత్ రెడ్డి,

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13



మహిళా రిజర్వేషన్ బిల్లు కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లోకసభ సీట్ల పెంపు విషయంలో భిన్న భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా (ఞ) సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. మహిళా రిజర్వేషన్లకు అందరూ మద్దతు ఇస్తా రని, కానీ దాని ముసుగు లో లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.కేవలం జనాభా ప్రాతిపది కన లోక్‌సభ సీట్లు పెంచా లని చూడటం దక్షిణాది రాష్ట్రాలకు మరియు చిన్న రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తుందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇది భవి ష్యత్తు లో దేశ సమాఖ్య స్ఫూర్తిని బలహీనపరుస్తుందని హెచ్చరించారు.మహిళా రిజర్వేషన్లు మరియు లోక్‌సభ సీట్ల పెంపు అనేవి పూర్తిగా భిన్నమైన అంశాలని దేశ ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తే దేశం మొత్తం హర్షిస్తుందని ఆయన సూచించారు.దేశ ప్రయోజనాలకు సంబంధించిన ఇంతటి కీలకమైన అంశంపై కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా, తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేశారు.

## భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుంది: ప్రధాని నరేంద్రమోదీ



చట్టసభల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు త్వరలో చట్టం కానుందని, తద్వారా భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలోనే అతిపెద్ద

(మిగతా 2వ పేజీలో..)

## మాజీ సీఎం కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు!

మన దునియా హైదరాబాద్:ఏప్రిల్ 13



బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ఆరోపణలకు కేసీఆర్,పూర్తి బాధ్యత వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తెలంగాణ

(మిగతా 2వ పేజీలో..)

## అన్నచెల్లెళ్ల వార్ టీఆర్ఎస్ పేరు ఎవరికి సొంతం.?

మాటూరి రవిందర్ గౌడ్

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పోరు మొదలైంది. ఒకప్పుడు తండ్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడిచిన అన్నచెల్లెళ్లు కేటీఆర్, కవిత.. ఇప్పుడు గులాబీ జెండా వారసత్వం కోసం, ముఖ్యంగా టీఆర్ఎస్ అనే బ్రాండ్ నేమ్ కోసం పోటీపడుతున్నారు. అంతే కాదు పోటాపోటీగా పాదయాత్రలు కూడా చేయబోతున్నారు. ఈ పరిణామం రాజకీయాల్లో మౌలికమైన మార్పులు తీసుకురానుంది.

పేరు మార్పే కొంపముంచిందా?

బీఆర్ఎస్ గా పేరు మార్చిన తర్వాతే పార్టీ గ్రాఫ్ పడిపోయిందని, తెలంగాణ అస్తిత్వాన్ని కోల్పోయామని

(మిగతా 2వ పేజీలో..)

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# మాజీ సీఎం కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారుతోంది. తనపై నిరాధారమైన అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారంటూ బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు మంత్రి సీతక్క సోమవారం లీగల్ నోటీసులు పంపారు. అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ ద్వారా రిజిస్టర్ పోస్టులో ఈ నోటీసులను పంపించారు.అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల మొత్తం టెండర్ విలువ కేవలం రూ. 44 కోట్లు మాత్రమేనని, కానీ అందులో రూ. 30 కోట్ల అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం హాస్యాస్పదమని మంత్రి పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను 'తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమి టెడ్' నిర్వహించిందని, టెండర్ ఇవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారమే కాంట్రాక్ట్ ఇచ్చారని స్పష్టం చేశారు. ఇందులో తనకు ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేదని తేల్చి చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా వేదికల్లో జరుగుతున్న ఈ దుష్ప్ర చారానికి పార్టీ అధినేతగా కేసీఆరే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా చేస్తున్న పోస్టులను 48 గంటల్లోగా తొలగించి, కేసీఆర్ బహి రంగ క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఒకవేళ గడువు లోగా స్పందించకుంటే సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని లీగల్ నోటీసులో హెచ్చరించారు.

# వరంగల్ ఆర్వో సబ్ రిజిస్ట్రార్-I సస్పెన్షన్

మన దునియా,వరంగల్ జిల్లా: ఏప్రిల్ 13





వరంగల్ ఆర్వో సబ్ రిజిస్ట్రార్-1 జమలాపురి రామనర్సింహారావు ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్వర్వులు సోమవారం వరంగల్ కార్యాలయానికి చేరుకోనున్నాయి. ఈ నెల 3న అవినీతి నిరోధక శాఖ అధికారులు వరంగల్ ఆర్వో కార్యాలయంపై దాడులు చేసి అక్రమ రిజిస్ట్రేషన్లు, అక్రమ ఆస్తులను గుర్తించారు. అవినీతికి పాల్పడినందుకుగాను సబ్ రిజిస్ట్రార్-2 ఆనంద్ ను ఇప్పటికే సస్పెండ్ చేశారు. రామనర్సింహారావుపై చర్యల కోసం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ సుభాషిణి కమిషనర్కు సమర్పించారు. ఆయనపై ఈ నెల 10న చర్యలు తీసుకున్నారు. కానీ సెలవులు రావడంతో ఉత్తర్వులు ఇంకా వరంగల్ కార్యాలయా నికి అందలేదు. వరంగల్ ఆర్వో కార్యాలయంలో ఏక కాలంలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడటం, అక్రమ ఆస్తులు కలిగి ఉండటం సంచలనం కలిగించింది. రామనర్సింహారావు, ఆనంద్కు మధ్య ఆన్లైన్లో రూ.43 లక్షల లావాదేవీలు జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించిన విషయం తెలిసిందే.

# భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుంది: ప్రధాని నరేంద్రమోదీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఉద్దేశించి నేడు ఢిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అత్యంత అవసరమని మోదీ అన్నారు. సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోందని తెలిపారు. ప్రతి పార్టీ దీనిని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని వ్యాఖ్యానించారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధి వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అన్నచెల్లెళ్ల వార్ టీఆర్ఎస్ పేరు ఎవరికి సొంతం.?

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ శ్రేణుల్లో బలమైన నమ్మకం ఉంది. దీనిపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మనం మళ్లీ టీఆర్ఎస్ కావాలని కోరుకుంటున్నాం.. పేరు మార్పు వల్లే ఓడిపోయాం అని ఆయన బాహాటంగానే ఒప్పుకున్నారు. పార్టీని మళ్లీ తెలంగాణకే పరిమితం చేసి, పోగొట్టుకున్న వైభవాన్ని వెతకాలని కేటీఆర్ వ్యూహరచన చేస్తున్నారు. తన నాయకత్వంలోనే టీఆర్ఎస్ రీ-లాంచ్ జరగాలని ఆయన భావిస్తున్నారు.

**కవిత టీఆర్ఎస్ ప్లాన్ కొత్త అజెండాతో పాత పేరు!**

మరోవైపు, కవిత కూడా టీఆర్ఎస్ పేరుపై కన్నేశారు. టీఆర్ఎస్ పేరు ఇప్పుడు ఖాళీగా ఉంది, ఎవరైనా వాడుకోవచ్చు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పాత పేరుతో, కొత్త అజెండాతో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆమె సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మహిళా లోకాన్ని, తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి తనవైపు తిప్పుకోవడానికి టీఆర్ఎస్ అనే బ్రాండ్ తనకు ఆయుధంగా మారుతుందని కవిత భావిస్తున్నారు. అన్న కంటే ముందే ఆమె తన రాజకీయ భవిష్యత్తు కోసం ఈ పేరును క్లెయిమ్ చేసే అవకాశం కనిపిస్తోంది.

**ఆస్తిగా మారిన టీఆర్ఎస్ బ్రాండ్**

ప్రస్తుతానికి బీఆర్ఎస్ ఒక జాతీయ పార్టీగా ఉంది. కానీ, తెలంగాణ ప్రజల గుండెల్లో మాత్రం కారు గుర్తు టీఆర్ఎస్‌కే అంకితమైపోయింది. అందుకే ఇప్పుడు టీఆర్ఎస్ అనేది కేవలం ఒక పేరు కాదు, అది ఒక రాజకీయ ఆస్తి . ఈ ఆస్తిని దక్కించుకున్న వారే తెలంగాణలో కేసీఆర్ వారసుడిగా చెలామణి అయ్యే అవకాశం ఉంది. అందుకే అన్నచెల్లెళ్లు ఇద్దరూ ఈ పేరు చుట్టూ తమ రాజకీయ ఎత్తుగడలను వేస్తున్నారు. ఎవరికి వారు తామే అసలైన తెలంగాణ వాదులమని నిరూపించుకోవడానికి తాపత్రయపడుతున్నారు.

**పోటాపోటీగా పాదయాత్రలు కూడా !**

ఈ ఇద్దరు నేతలు కూడా త్వరలోనే పాదయాత్రలు చేపట్టాలని నిర్ణయించుకోవడం మరో విశేషం. కేటీఆర్ తన పాదయాత్ర ద్వారా పార్టీ యంత్రాంగాన్ని ఉరకలెత్తించాలని చూస్తుంటే, కవిత మాత్రం క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ తన ఇమేజ్‌ను ప్రక్షాళన చేసుకోవాలని చూస్తున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు నేతలు, ఒకే పేరు కోసం, ఒకే రకమైన కార్యచరణతో బయలుదేరడం పార్టీ క్యాడర్, ఓటు బ్యాంకులో చీలిక తేవడం ఖాయం కనిపిస్తోంది. గులాబీ గూటిలో జరుగుతున్న ఈ వారసత్వ , బ్రాండ్ యుద్ధం రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారి తీయడం ఖాయం.

# ఆదివాసుల కల్ప వృక్షం ఇప్ప చెట్టు

(మొదటి పేజీ తరువాయి)

కల్పవృక్షంగా ఆరాధిస్తారు ఆదివాసీలు. ఎండాకాలం మొదలైందంటే చాలు కోయ గూడాలలో ఇప్పపువ్వు సేకరణ పండగ మొదలవుతుంది. ఆదివాసీలకు, మార్చి ఏప్రిల్ నెలలో జీవనాధారంగా మారింది ఇప్ప సేకరణ. గిరిజనులు వాడుకోవడం కోసమే కాకుండా, ఆర్థికంగా బలపడేందుకు ఇప్పపువ్వు సేకరణ పనికొస్తుంది. ఒకప్పుడు కేవలం నాటు సారాకే పరిమితమైన ఇప్ప పువ్వు, ఇప్పుడు సూపర్ ఫుడ్ గా రికార్డులు సృష్టిస్తోంది. ప్యూర్, నేచురల్, ఘాటైన అనుభూతిని ఇచ్చే ఈ పానీయం, ఒకప్పుడు గిరిజన వేడుకలకు పరిమితం. కానీ ఇప్పుడు ఆర్గానిక్ డ్రింక్స్‌ను ఇష్టపడే వారికి ఇదో ఆల్టర్నేట్ గా మారింది. కొన్ని ప్రాంతాల్లో మహువా చెట్టుగా పిలుచుకునే ఇప్ప పూల సేకరణ కోసం ఇంటిల్లిపాది తెల్లవారుజామునే అడవి బాట పడుతుంటారు.

ఇప్ప పువ్వు గ్లోబల్ ట్రెండ్!

ఇప్ప పువ్వును మరగబెట్టి చేసే మహువా టీ కూడా ట్రెండింగ్ అవుతోంది. చక్కెర అవసరం లేని సహజ సిద్ధమైన స్వీట్ నెస్ దీని స్పెషల్. అలాగే ఇప్ప పువ్వు సిరప్‌ను పాన్ కేక్స్, ఐస్ క్రీమ్స్ మీద టాపింగ్‌గా వాడుతున్నారు. అడవి పువ్వుకు లభించిన గ్లోబల్ టచ్ ఇది. ఇప్ప పువ్వు పొడితో చేసే గారెలు, రొట్టెలు గిరిజనుల ఇష్టమైన భోజనం. ఇప్పుడు బిస్కెట్లు, కుకీస్ గా మారుతున్నాయ్. గ్లూటెన్ లేని ఫుడ్ కావాలనుకునే వారికి ఇప్ప పిండి ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయం. చెప్పాలంటే ఇప్ప పువ్వు ఓ పోషకాల గని.

గ్లూటెన్ ఫ్రీ డైట్‌లో కొత్త స్టార్

గ్లూటెన్ అనేది గోధుమలు, బార్లీ, ఓట్స్ వంటి ధాన్యాలలో సహజంగా ఉండే ఒక రకమైన ప్రోటీన్. ఇది పిండికి జిగురును ఇస్తుంది. అయితే కొందరికి గ్లూటెన్ తింటే చిన్న ప్రేగులు దెబ్బతింటాయి. కొందరికి గ్లూటెన్ తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు, జీర్ణక్రియ బాగుండాలనుకునే వారు కూడా ఇప్పుడు గ్లూటెన్ లేని ఆహారాన్ని ఎంచుకుంటున్నారు. సాధారణంగా గ్లూటెన్ లేని ఆహారం కోసం జొన్నలు, సజ్జలు లేదా రాగులు వాడుతుంటారు. ఈ లిస్టులో ఇప్పుడు ఇప్ప పిండి కూడా వచ్చి చేరింది. పైగా గోధుమ పిండిలో కేవలం పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటే, ఇప్ప పిండిలో కాల్షియం, ఐరన్, విటమిన్-సి పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల బలానికి, రక్తహీనత తగ్గడానికి ఉపయోగపడుతుంది. అలాగే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచదు. అందుకే డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఇది మంచి ఆప్షన్. ఆదివాసులు సేకరించిన ఇప్ప పూలలో అత్యధిక శాతం సారా తయారీకి ఉపయోగిస్తారు. ఇప్పపూలను ఆరబెట్టి, ప్రత్యేక ప్రాసెసింగ్ ద్వారా మద్యం తయారీ చేస్తారు. ఇప్ప ఉత్పత్తులను సంవత్సరం పొడవునా ఆహార పదార్థంగా వినియోగిస్తారు. లడ్డూలు, రొట్టెలు, నూనెలుగా అటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, బ్యాడ్ కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయం, ఇప్పనూనెతో చర్మం, జుట్టు సంరక్షణ ఒక్కటేమిటి అన్నీ స్పెషల్సే అంటున్నారు. ఇప్ప సారా నుంచి పోషకాలు అందించే ఇప్ప లడ్డూల తయారీ దాకా కాలం చాలా మారింది. ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే గిరిజనులు, ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళ రక్తహీనతను తగ్గించేందుకు ఇప్పపువ్వుతో లడ్డులను తయారు చేస్తున్నారు.

గిరిజన విద్యార్థినులకు శక్తి ఆహారం

ఉమ్మడి ఏజన్సీ జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను స్వీకరిస్తారు.ఇప్పపువ్వుతో వినూత్న వంటలుసోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారని, రకరకాల వంటలు చేస్తున్నారని వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని.. వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం కమ్మదనం కనిపిస్తుందని ప్రధాని మోడీ ప్రశంసించారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్..

తెలంగాణలోని ఆదివాసీలు, ఎస్టీ సోదరులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్ప పువ్వు సారా తయారీకి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని వన ప్రేమి డాక్టర్ పుల్సమ్ సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని ఇప్పటికే నడిపిస్తున్నారు. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రకరకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు. ఇప్పపువ్వు ప్రొడక్ట్స్ అంటే సారా మాత్రమే కాదు.. దీన్ని పక్కన పెడితే ఇప్ప లడ్డూల వంటివి, ఇప్ప పిండి ఇలాంటివి శరీరానికి ఎంతో మేలని, వీటితో కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ల నొప్పులు తగ్గడం, రక్తహీనతకు చెక్ పెట్టడం వంటివి ఇక్రిశాట్ పరిశోధనలో వెల్లడైందని పుల్సమ్ సాంబయ్య అన్నారు. ఇప్ప పువ్వు అనగానే నెగెటివ్ ఇంపాక్ట్ వైపు చూడొద్దని,సారాను ఎవరూ ప్రోత్సహించరు. ప్రోత్సహించొద్దు కూడా. అయితే అదే సమయంలో ఇప్ప ప్రొడక్టులతో కలిగే లాభాలనూ గుర్తించాలని, రాబోయే రోజుల్లో ఇప్ప ఉత్పత్తులను పెంపొందించాలని అన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । మంగళవారం । 14 । 2026



# ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి





**సంగెం ( మన దునియా)**

కాంగ్రెస్ నాయకుడు మహబూబ్ పాషా కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ఈరోజు గవిచర్ల గ్రామం సంగం మండలం ఈనెల 6 తారీఖున గవిచర్ల గ్రామానికీ చెందిన యండి మహబూబ్ పాషా నజీమా పెద్ద కుమారుడు ఎండి అశ్రుత్ 24 సంవత్సరాలు గత కొద్ది సంవత్సరాలుగా కండరాల బలహీనత వ్యాధితో బాధపడుచు వారం రోజుల క్రితం హాస్పిటల్లో చనిపోవడం జరిగింది ఆ విషయం తెలుసుకొని మన పర్కాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ఇంటికి వచ్చి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు అబ్బాయి గురించి చాలా విషయాలు ఆరోగ్యం గురించి చదువు గురించి అడిగి తెలుసుకున్నారు ఈ వ్యాధికి సరైన మందు లేదని మేము తెలియజేసినాము మేము చాలా ఆస్పటల్ తిరిగి అబ్బాయి ఆరోగ్యం గురించి కొన్ని సంవత్సరాలుగా ఖర్చులు చేసిన ఫలితం లేకుండా పోయిందని మేము బాధపడుతూ సార్ కు చెప్పుకోవడం జరిగింది సారు మాకు ఓదార్చి ధైర్యం చెప్పి నారు మేము చేసే పని గురించి కూడా అడిగి తెలుసుకున్నారు సారూ ప్రభుత్వం తరపున మీకు ఎల్లవేళల సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పడం జరిగిందిమేము మహిళా సంఘాలలో ట్రైనర్లుగా వర్క్ చేస్తాము తెలియజేసినాము సార్ వెంట పోలీస్ అధికారులు సంగం ఎస్సై వంశీకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చేల్లోటి మాధవరెడ్డి ఎంపీడీవో రవీందర్ సార్ క మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు గచర్ల సర్పంచ్ బాషిపాక సదయ్య గారు ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్ వార్డు మెంబర్ బాషీపాక అశోక్ మైనార్టీ మండల నాయకుడు ఎండి పాషా గారు అధికార ప్రతినిధి జనగాం రమేష్ మాజీ ఎంపీపీ కళావతి నరహరి కిషోర్ యాదవ్ సురేందర్ గౌడ్ కాజా పాషా కదర్ రాములు వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేయడం జరిగింది

# తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ ఏటీఎంలు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షించే అవస్థలకు రిపోర్టుల కోసం రోజుల తరబడి ఎదురు చూసే ఇబ్బందులకు ముగింపు పలికేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధ మైంది, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు రేవంత్ రెడ్డి,సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో హెల్త్ ఏటీఎంలను ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసు కుంది. ఈ అత్యాధునిక పరికరాలు కేవలం నిమి షాల వ్యవధిలోనే 130 రకాల టెస్టులు ఆటో మేటిక్‌గా నిర్వహిస్తాయి. అనంతరం వాట్సప్‌కు లేదా ఎస్ఎంఎస్ రూపంలో మొబైల్‌కు టెస్టుల రిపో ర్టులు వచ్చేస్తాయి. ప్రస్తు తం ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాన్యువల్ విధానంలో టెస్టులు చేయాలంటే గంటల కొద్ది సమయం పడుతుంది. దీంతో రోగుల వెయిట్ చేయాల్సి వస్తుంది. దీని వల్ల రోగ నిర్ధారణకు ఎక్కు వ సమయం పడుతుంది. దీనిని తగ్గించి రోగులకు సత్వర చికిత్స అందించేం దుకు ప్రభుత్వం సాంకేతిక తతో కూడిన హెల్త్ ఏటీ ఎంలను తీసుకొచ్చింది. మొదటగా కింగ్ కోఠి, మలక్ పేట ప్రభుత్వ ఆస్పత్రుల్లో పైలట్ ప్రాజెక్ట్ విధానంతో ఈ హెల్త్ ఏటీఎంలను ప్రభుత్వం ప్రారంభించింది. వీటి ద్వారా వచ్చే ఫలితాల ను టీ డయాగ్నోస్టిక్ కేంద్రా ల్లో కూడా పరీక్షించారు. దీంతో హెల్త్ ఏటీఎంల ద్వారా వచ్చిన రిజల్ట్స్.. టీ డయాగ్నోస్టిక్ సెంటర్లలో వచ్చిన ఫలితాలు ఒకేలా ఉన్నాయి. ఇక ప్రైవేట్ ల్యాబుల్లో కూడా వీటిని పరిశీలించారు. అన్నిచోట్ల ఒకేలా ఫలితాలు వచ్చాయి. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అవ్వడం తో రోగుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు వైద్యఆరోగ్యశాఖ సిద్ధమవుతోంది. దీంతో వేలల్లో ఖర్చు అయ్యే టెస్టులు ఉచితంగా పొందటమే కాకుండా వేగం గా సేవలు పొందవచ్చు. డిజిటల్ రూపంలో టెస్టులుఈసీజీ, బీపీ, బాడీ మాస్ ఇండెక్స్, ఆక్సిజన్ లెవల్స్, బాడీ టెంపరేచర్, గ్లూకోజ్,




హిమోగ్లోబిన్ లెవల్స్, లివర్, కిడ్నీ ఫంక్షన్, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్ వంటి టెస్టులు నిమిషాల్లో నే ఈ మెషీన్ల ద్వారా కంప్లీట్ అవుతాయి. ఇక గర్భిణులకు ఫీటల్ డాప్లర్ టెస్టులు, చర్మ వ్యాధులకు డెర్మాస్కోప్ వంటి ఫీచర్లు కూడా ఈ మెషీన్లలో ఉన్నాయి. ఈ మెషీన్ల ద్వారా వచ్చే రోగుల హెల్త్ రిపోర్టులను ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్‌తో అనుసంధాని స్తారు. దీంతో రోగికి సంబంధించి ప్రతీ రిపోర్ట్ డిజిటల్ రూపంలో వైద్యులకు అందుబాటులో ఉంటుంది. దీని వల్ల వైద్యులకు రోగుల హిస్టరీ అందుబాటులో ఉంటుంది. దీంతో వేగంగా ట్రీట్ మెంట్ చేయవచ్చు. కాగా ఈ యంత్రాలను ఉపయోగించుకునేలా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొంతమంది సిబ్బందిని అధికారులు అందుబాటు లో ఉంచనున్నారు. వీళ్లు రోగులకు సహాయం అందిస్తారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వీటిని ప్రవేశపెట్టనున్నారు.

# బోయిన్ పేట లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 13**

పేదల ఆరోగ్య సంరక్షణకు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మంథని 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీలత క్రాంతి అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయిన్ పేటలో ఆదివారం కరీంనగర్ అపెక్స్ హాస్పిట ల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీలత క్రాంతి ప్రారంభించా రు. ముఖ్యంగా చిన్న పిల్ల లు పెద్దలకు, వైద్య నిపు ణులు ఈసీజీ, పరీక్షలు ఉచితంగా నిర్వహించి 100 మందికి మందులు పంపిణీ చేశారు. మంథని మునిసిపల్ 6వ వార్డు కౌన్సిలర్, శ్రీలత క్రాంతి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు తప్పనిసరి అన్నారు. వైద్య శిబిరాల్లో రోగ నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని తెలుసుకుని అందుకు తగిన చికిత్స అందిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన కరీంనగర్ వారి అపెక్స్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ భరత్ రెడ్డి,కి వైద్య సిబ్బందికి అయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## మరోసారి సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు!



**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో మరోసారి సమ్మె సైరన్ మోగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆర్టీసీ కార్మికుల వేతనాలు సర్వీస్ సమస్యలు బెనిఫిట్స్ వంటి అంశాలపై దీర్ఘకాలంగా అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించక పోవడం వల్ల సమ్మె ఆందో ళన తీవ్రత మరింత పెరుగ నుంది. ఈ క్రమంలోనే ఆర్టీసీ జేఏసీ నేతలు ఈరోజు లేబర్ కమిషనర్‌తో భేటీ కానుండటం రాజకీయంగా, పాలనాపరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభు త్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ఈ నెల 20వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లాలని కార్మిక సంఘాలు ప్రాథమికంగా నిర్ణయించాయి. కార్మికులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక చర్చ లకు పిలవకపోవడంపై జేఏసీ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లేబర్ కమిషనర్‌తో జరిగే చర్చల అనంతరం సమ్మెపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. తమ డిమాండ్ల విషయం లో వెనక్కి తగ్గేదే లేదని, ఆర్టీసీని కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కుల కోసం పోరాటం ఉధృతం చేస్తామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఒకవేళ చర్చలు విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభించే ప్రమాదం ఉంది. లక్షలాదిమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13**



తెలంగాణలోని డిగ్రీ కళాశాలలో 2026–27, విద్యా సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ నోటిఫికేషన్ విడుదల అయింది, ఉన్నంత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, ఈ నోటిఫికేషన్ను సోమవారం విడుదల చేశారు.మొత్తం మూడు ఫేజ్ ల్లో దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది.అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగ నుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు.మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియక పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్ర మాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవు తాయి.

## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల!

**ఎల్లుండి నుంచి దరఖాస్తుల స్వీకరణ!**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13**



తెలంగాణలో 2026 సంవత్సరానికి గాను ఉపాధ్యాయ అర్హత పరీక్ష నోటిఫికేషన్ సోమవారం విడుదల అయింది, ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30 వరకు ఆన్లైన్ దరఖాస్తు స్వీకరించనున్నారు జూన్ 15 నుంచి 30 వరకు పరీ క్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది...

పరీక్ష విధానం

టెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి పేపర్ 1 లో ప్రాథమిక పాఠశాల క్లాస్ (1–5 ) ఉపాధ్యాయ అర్హతకు పరీక్ష ఉంటుంది, పేపర్ 2 లో ఉన్నంత ప్రాథమిక పాఠశాల(6–8) ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉంటుంది, అభ్యర్థులు ఒక పేపరు లేదంటే రెండు పేపర్లకు దరఖాస్తు చేసుకోవచ్చు, టీజీ టెట్ పరీక్షల హాల్ టికెట్లను జూన్ మొదటి వారంలో హాల్ టికెట్లు విడుదల చేస్తారు. జూన్ 15వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించను న్నారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.ఒక ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000 పరీక్షా ఫీజు స్వీకరించను న్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రాయితీ కల్పించనున్నారు. ఇక జూలైలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# లక్ష్మీదేవి పల్లికి మోక్షం ఇవ్వాల్సిందే..

**రిజర్వాయర్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి..**

**ఈనెల 15న లక్ష్మీదేవి పల్లికి అధ్యయనం బృందం..**

**ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు**

**మన దునియా,షాద్ నగర్:ఏప్రిల్ 13**



షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు సాకారం కాని కలగా మిగిలిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీదేవిపల్లి విషయంలో నిర్లక్ష్యాన్ని ఇక సహించలేమని హెచ్చరించారు. ఇందుకోసం ఈనెల 15వ తేదీన అధ్యయన బృందం రిజర్వాయర్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన ప్రాంతాన్ని సందర్శించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటిదాకా పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన అన్ని రిజర్వాయర్లను సందర్శించినట్లు వెల్లడించారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పట్ల నిర్లక్ష్యం చేసి ఇక్కడి రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగునీటి అన్యాయంపై అధ్యయన బృందంగా ఏర్పడి ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యయన బృందం నాయకులు నర్సింలు, టీజేఏసీ మాజీ చైర్మన్ టీజి శ్రీనివాస్, బీసీ జేఏసీ నాయకులు బుస జంగయ్య, వెంకటేష్ ముదిరాజ్, సిపిఎం నాయకుడు ఈశ్వర్, యుటిఎఫ్ నాయకుడు నరసింహులు గౌడ్, బిజిలి సత్యం, మంది కృష్ణ, పౌరహక్కుల సంఘం నాయకుడు తిరుమలయ్య తదితరులు పిలుపునిచ్చారు..

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హైడ్రామా చోటుచేసుకుంది..

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 13**



సింగర్ మంగ్లీ కేసుకు సంబంధించి బాధితులతో కలిసి వచ్చిన ఒక అడ్వకేట్ సుబ్బారావు కు పోలీసులు ఆల్కహాల్ టెస్ట్ చేశారు..న్యాయవాది మద్యం సేవించి ఉన్నారనే అనుమానంతో బ్రీత్ అనలైజర్ పరీక్ష చేశామని తెలిపిన పోలీసులు..టెస్ట్ లో రీడింగ్ 27 పాయింట్లు నమోదైందనీ.. అతను ఆల్కహాల్ సేవించి ఉన్నాడని తెలిపిన పోలీసులు..అయితే లెక్క ప్రకారం 38 పాయింట్లు ఉండాలని..రాత్రి సేవించిన మద్యం వల్లే అలా వచ్చిందని.. తను ఈరోజు ఎలాంటి మద్యం తీసుకోలేదని.. కావాలనే పోలీసులు ఇలా చేస్తున్నారంటూ వాదనకు దిగిన సుబ్బారావు..దీంతో పోలీసులకు సుబ్బారావు కు మధ్య కాసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది...తాము డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేయలేదని.. కేవలం టెస్ట్ చేసి.. అలా మద్యం సేవించి వాహనం నడపడం తప్పు అని చెప్పామని.. పరిమితికి లోబడి పాయింట్లు నమోదు అయినందున కేవలం ఆయనకు వివరించడానికి ప్రయతించామని.. ఆయనే తమతో వాదనకు దిగాడని అంటున్న పోలీసులు..

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా?లేక రైతు దురదృష్టమా?





పెన్ పహాడ్ మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో దొంగరి మురలయ్య అనే రైతు పాడి గేదెలు ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ కు గురై రెండు పాడి గేదెలు మృతి చెందాయి. విద్యుత్ తీగలు తెగి వారం రోజులుగా కావస్తున్న విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. రెండు పాడి గేదెలా విలువ సుమారు లక్షన్నర రూపాయలు నష్టపోయామని రైతు మురళయ్య వాపోయాడు. అధికారుల నిర్లక్ష్యం వలన జరిగిందని ప్రభుత్వం వారు స్పందించి నష్టపరిహారం చెల్లించి తగిన న్యాయం చేయాలని కోరారు.

# మంథనిలో ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఏప్రిల్ 13**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు, 27వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోఐటీ మంత్రి శ్రీధర్ బాబు,తో పాటు.. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో మున్సి పల్ సిబ్బందికి శ్రీపాద రావు, చిత్రపటాలనుఅంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మా తండ్రి చూపిన బాట లో నడుచుకుంటున్నాని, ఆయన స్ఫూర్తితో శక్తి వంతన లేకుండా పనిచేస్తా మన్నారు.విద్య,వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆనాడు శ్రీపాదరావు, చెప్పిన మాటల స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు,తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్, మాట్లాడు తూ... శ్రీపాదరావు విగ్రహావిష్కరణకు తనను ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అజాత శత్రువు గా పేరున్న శ్రీపాదరావు, ఆనాడు కార్యకర్తలకు ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ.. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగమయ్యారని మంత్రి అన్నారు. స్వర్గీయ శ్రీపాదరావు, రాజకీయ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన శ్రీధర్ బాబు, రాష్ట్ర రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాల్లో కీలకంగా మారారని తన లాంటి సామాన్య కాంగ్రెస్ కార్యకర్తకు కేబినెట్లో అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి శ్రీధర్ బాబు అని మంత్రి కొనియాడారు. మంత్రి శ్రీధర్ బాబు, సహకారంతోనే రాష్ట్ర బడ్జెట్లో తన శాఖకు 17 వేల కోట్లు కేటాయించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

# షాద్ నగర్ లో "కో ఆప్షన్"లపై ఉత్కంఠ

**కో ఆప్షన్ పదవుల కోసం పోటాపోటీ**

**నాలుగు కో ఆప్షన్ పదవుల భర్తీకి తర్జన భర్జనలు**

**నేడో రేపో నోటిఫికేషన్ వెలువడే అవకాశం**

**మన దునియా,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్:ఏప్రిల్ 13**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోఆప్షన్ పదవుల భర్తీపై ఉత్కంఠ నెలకొన్నది. అధికార కాంగ్రెస్‌లో ఆశావాహులు చాలా మంది ఇప్పటికే ఆశలు వదులుకుంటున్నారు. మున్సిపాలిటీలో నాలుగు కో ఆప్షన్ పదవులు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం కో ఆప్షన్ పదవుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది ఈ నేపథ్యంలో షాద్ నగర్ లో కోఆప్షన్ పదవుల ఎంపిక పట్ల అధికార పార్టీ కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. షాద్ నగర్ మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులు ఉండగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కవసరం చేసుకున్న విషయం విధితమే. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ లు ఎంపికయ్యారు. ఆ తర్వాత కో ఆప్షన్ పదవుల ఎంపిక కోసం ఎదురుచూస్తున్నారు. ఈతతంగం పూర్తయితే ఇక మున్సిపాలిటీ పాలన పరంగా ముందుకు కొనసాగుతుంది. నిబంధనలకు సంబంధించి గతంలో కొనసాగించిన విధానాన్నే అనుసరిస్తామని ప్రభుత్వం ఇది వరకే జీవో జారీ చేసింది. దీంతో 4 పదవుల్లో రెండు మహిళలకు కేటాయించనున్నారు. మరో రెండు పదవులుఅనుభవజ్ఞుల కోటాలో, రెండు పదవులు మైనార్టీ కోటాలో అవకాశం ఉంటుంది. అనుభవజ్ఞుల కోటాకు సంబంధించి ఐదేళ్లు ప్రజాప్రతినిధిగా అనుభవం ఉండాలి. మూడు సంవత్సరాలు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్(న్యాయవాది)గా పని చేసిన అనుభవం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసి రిటైర్డ్ అయి మున్సిపల్ పరిపాలనపై అనుభవం కలిగిన వారు అర్హులుగా ఉంటారు. రెండు మైనార్టీ కో ఆప్షన్ పదవుల్లో ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ, పార్సి, సిక్కు వర్గాలకు అర్హత ఉంటుంది. ఇందులో అనుభవజ్ఞుల కోటాలో ఒకరు, మైనార్టీ కోటాలో ఒకరు, మహిళలకు కేటాయించనున్నారు. రెండు పదవులు మైనార్టీలకు, రెండు పదవులు జనరల్ కేటగిరీలో ఏర్పాటు చేయబోతున్నారు. ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులను హోప్షన్స్ సభ్యులుగా ఎంపిక చేసే క్రమంలో కసరత్తు కొనసాగుతోంది. అయితే క్రిస్టియన్, మైనార్టీ కోటాలో క్రిస్టియన్ కోటాలో క్రీడాకారుడు చిన్న పేరు వినిపిస్తుండగా, మైనార్టీ కోటాలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎండి ఖదీర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అదేవిధంగా జనరల్ కేటగిరీలో మాజీ సర్పంచ్ సోలిపూర్ శ్రీశైలం గౌడ్, అదేవిధంగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వావిలాల సుజీవన్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇద్దరిలో అవకాశం అధిష్టానం ఎవరికి ఇస్తుంది అన్న సంక్షేమ కొనసాగుతోంది. వీరి మధ్యలో సోలిపూర్ కు చెందిన కాంగ్రెస్ మరో యువ నాయకుడు యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డిలు కూడా కోఆప్షన్ పదవిని ప్రధానంగా ఆశిస్తున్నారు. ఇంకా మరి కొంతమంది లోపకారిగా ప్రయత్నాలు జరుపుతున్నారు. అదేవిధంగా మహిళల కోటా విషయంలో ఇంకా ఎవరి పేరు తెరపైకి రాలేదు. గతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. చెన్నయ్యకు కో ఆప్షన్ పదవి కట్టబెడతారన్న ప్రచారం జరిగింది. అయితే చెన్నయ్య ఈ అంశాన్ని సున్నితంగా తోసి పుచ్చినట్లు సమాచారం. ఆయన కో ఆప్షన్ పదవిపై అయిూష్టత చూపుతున్నారు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీ కార్యాలయం నుండి నోటిఫికేషన్ విడుదలైన ఏడు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారు. నామినేషన్లు స్వీకరించి ఆ తర్వాత స్క్రూట్ ని అనంతరం తీర్మానం ఉంటుంది. కో ఆప్షన్ సభ్యుల ఎంపికలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించే అవకాశం లేకపోలేదు. నామినేషన్లు ఎవరు వేసుకున్నప్పటికీ ఎంపిక ప్రక్రియలో కౌన్సిలర్ల మద్దతు చాలా ప్రధానంగా ఉంటుంది. వారు తిరస్కరిస్తే కోఆప్షన్ పదవి గోవిందా అవుతుంది. అదేవిధంగా అధిష్టానం కూడా ఎవరెవరి పేర్లు ప్రపోజల్స్ చేస్తుంది అన్న విషయం కూడా స్పష్టంగా ఇంకా తెలియ రాలేదు. జనరల్ కేటగిరీలో సోలిపూర్ శ్రీశైలం గౌడ్ వావిలాల సుజీవన్ కు మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉందని అంటున్నారు. నాయకులు కొందరు చీలి ఇరువురి పక్షాన వేర్వేరుగా అంతర్గత మద్దతు తెలియజేస్తున్నట్లు తెలుస్తోంది. ఎంపిక ప్రక్రియలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అభిప్రాయాలు చాలా కీలకంగా ఉంటాయి. కోసం పదవుల ఎంపికపై నేడో రేపో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి..

# కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన.ఎమ్మెల్యే రేవూరి

**ఏప్రిల్ 13. మన దునియాన్యూస్/ సంగెం**

సంగెం మండలం కాపులకానిపర్తి గ్రామంలోని ఎఫ్ఏసిఎస్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ఆన్లైన్ సేవా కేంద్రం ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మరింత సమీపంలో ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామీణ వివిధ ప్రభుత్వ సేవలను ఒకేచోట సులభంగా అందించేందుకు సీఎస్సీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజకుమార్ ఎంపీడీవో రవీందర్ ఎస్సై వంశీకృష్ణ.సొల్లేటి మాధవరెడ్డి గ్రామ సర్పంచ్ సదిరం చంద్రమౌళి మండల నాయకులు జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సొసైటీ సిబ్బంది గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నారు.

మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం



# సంగెం డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి

**మొక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఏప్రిల్ 13. మన దునియాన్యూస్ /సంగెం**

సంగెం మండలం కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ సంగెం కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంగెం డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించేందుకు ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రైతులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు మరియు ఇతర ఆర్థిక సేవలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంకులు ముఖ్యమైన వనరుగా నిలుస్తాయని అన్నారు. గ్రామాలలోని రైతులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి సంగెం సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోగలరని రైతులకు సూచించారు ఆరబెట్టి శాతం వచ్చేలా చేసిన తర్వాత బ్యాగులు నింపి తీసుకురావాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో కనీసం మద్దతు ధర క్వింటాల్కి 2400 ధర పలుకుతుంది దళారులను నమ్మి మోసపోకండి ఇది రైతు రాజ్యం రైతులను రాజు చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం అన్న ప్రకాశ్ రెడ్డి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారద పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి డి సి సి బ్యాంకు మేనేజర్ సొసైటీ మాజీ.చైర్మన్ కుమారస్వామి గ్రామ సర్పంచ్ పేరాల లలిత రమేష్ తాసిల్దార్ రాజకుమార్ ఎంపీడీవో రవీందర్ ఎస్సై వంశీకృష్ణ మండల అధ్యక్షుడు చొల్లేటిమాధవరెడ్డి కందగట్ల నరహరి జనగాం రమేష్ రావుల శ్రీనివాసరెడ్డి అచ్చ నాగరాజు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు అందరూ ప్రభుత్వ అధికారులు ప్రజలు అందరూ హాజరయ్యారు

# చిలకలూరిపేటలో అడ్వకేట్ దారుణ హత్య

**నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**మన దునియా చిలకలూరిపేట,యడవల్లి:ఏప్రిల్ 13**



చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామ సమీపంలో జరిగిన అడ్వకేట్ శ్రీరామ హరిప్రసాద్ హత్య కేసును చిలకలూరిపేట రూరల్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. వివాహేతర సంబంధం మరియు కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు నరసరావుపేట లిడీఎస్పీ ఎం. హనుమంతరావులి మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు ఉసర్తి వెంకట కోటయ్య, కొండారెడ్డి శ్రీనివాసరావులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ఇనుప రాడ్డు, బైక్ మరియు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.మృతుడు హరిప్రసాద్ మార్కాపురం బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. నిందితుడైన కోటయ్యకు, హరిప్రసాద్ భార్య నాగజ్యోతికి మధ్య ఉన్న అక్రమ సంబంధమే ఈ ఘాతుకానికి దారితీసింది. తన భర్త వేధిస్తున్నాడని నాగజ్యోతి చెప్పడంతో, అతడిని అడ్డు తొలగించుకోవాలని కోటయ్య పథకం వేశాడు. ఈ క్రమంలో తన స్నేహితుడు శ్రీనివాసరావు సహాయంతో హరిప్రసాద్‌ను నరసరావుపేటకు పిలిపించి, మద్యం సేవించిన అనంతరం యడవల్లి వద్ద నిర్మానుష్య ప్రాంతంలో ఇనుప రాడ్డుతో తలపై కొట్టి అతి దారుణంగా చంపారు. ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంపై స్కూటీని నెట్టి నిందితులు పరారయ్యారు.ఎటువంటి ఆధారాలు లేని ఈ కేసును పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు, ఎస్ఐ అనిల్ కుమార్ , ఎస్సై లేఖా ప్రియాంక, యడ్లపాడు ఎస్సై టి.శివ రామ కృష్ణ, ఏఎస్ఐ -శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుళ్లు వెంకట రావు, సాంబయ్య నాయక్, దేవ రాజు, కానిస్టేబుళ్లు బోసుబాబు, జాని భాష, రత్న కిషోర్, సుబ్బారావు, నాగేశ్వర రావు జిల్లా యస్.పి. అత్యంత చాకచక్యంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించటం జరిగిందని, అదేవిధంగా డీఎస్పీ కూడా అభినందించి రివార్డుకు పంపించడం జరిగిందని తెలిపారు.

# అశ్వారావుపేట అభివృద్ధిపై మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే, మున్సిపల్ ప్రజాప్రతినిధుల భేటీ

**తెలంగాణ ముఖద్వారం అశ్వారావుపేట ఆదర్శంగా ఉండాలి : తుమ్మల**

**మన దునియా,అశ్వారావుపేట: ఏప్రిల్ 13**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు సోమవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ బృందంలో మున్సిపల్ వైస్ చైర్మన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.అశ్వారావుపేట ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండటంతో మన రాష్ట్రానికి ఇది ముఖద్వారం అని ఏపీ వైపు నుండి వచ్చే వారు తెలంగాణలోకి ప్రవేశించగానే అశ్వారావుపేట పట్టణం ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా కనిపించేలా సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచేలా అశ్వారావుపేట ముందు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు వార్డుల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, మున్సిపల్

# డంపింగ్ యార్డ్‌పై గ్రామ సభ పెట్టండి





**ప్రజల అభిప్రాయం తెలుసుకోండి, లేదంటే భారీ ఆందోళనలు**
**ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంగీకరించం**
**అఖిలపక్షంతో లక్ష మందితో భారీ ధర్నా చేస్తాం,**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలి**

**బచ్చల శ్రీకాంత్ మన దునియా ప్రతినిధి కమలాపూర్**

హుజురాబాద్ పట్టణంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలు 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని హుజురాబాద్ క్లబ్ సభ్యులు సందర్శించి మద్దతు ప్రకటించారు. వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజలు 22 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం సుమారు 500 ఎకరాల భూమి సేకరించినట్లు సమాచారం ఉందని, వెంటనే ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజలే నిర్ణయం చెబుతారు,గ్రామ సభ నిర్వహించాలి

సుడా చైర్మన్ హుజురాబాద్ ప్రజలే డంపింగ్ యార్డ్ కోరుకుంటున్నారని చెబుతున్నారని, నిజంగా ప్రజలు కోరుకుంటున్నారో లేదో తెలుసుకోవాలంటే గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ సభలో ప్రజలే వాస్తవ పరిస్థితిని వెల్లడిస్తారని, ప్రజలే నిజం చెబుతారని వ్యాఖ్యానించారు.

9 మండలాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో 9 మండలాల ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఆ మండలాల ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

డంపింగ్ యార్డ్ ప్రతిపాదనకు తమ ప్రభుత్వం లేదా తమ పాలక వర్గం ఉన్నప్పుడు అంగీకరించి సంతకం చేసినట్టు ఎవరైనా నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. లేనిపక్షంలో తమపై ఆరోపణలు చేస్తున్న వారు పదవులకు రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మల్లన్న పట్నాలు కార్యక్రమానికి భారీగా హాజరుకండి,

ఈనెల 19వ తేదీన డంపింగ్ యార్డ్ ప్రాంతంలోని ఐలోని దేవాలయంలో నిర్వహించనున్న మల్లన్న పట్నాలు కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు.

# జనరిక్ మెడికల్ సెంటర్ ను ప్రారంభించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి









**ఏప్రిల్ 13. మన దునియాన్యూస్/ సంగెం**

సంగెం మండలం గావిచర్ల గ్రామంలో జనరిక్ మెడికల్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఔషధాలు అందించాలనే ఉద్దేశంతో జనరిక్ మెడికల్ సెంటర్ ను ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కేంద్రం ద్వారా తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందుబాటులోకి రావడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# వీరాముడు భద్రాచలంలో రాముని భూములు పురుషోత్తపట్నంలో ఆంధ్రలో ఉన్నవి






**మన దునియా, వాజేడు ఏప్రిల్.:13**

భద్రాది పునరీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య గారు రాష్ట్ర విభజన తర్వాత భద్రాచలం గిరిజన గిరిజనేత్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ఇప్పటికే పలుమార్లు గవర్నర్ ను ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కల్పమని విజ్ఞప్తి చేయడం జరిగింది తెలంగాణ భద్రాచలం నియోజకవర్గం లో ప్రయాణించాలంటే 10 కి.మీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాణించాల్సి వస్తుంది ఈ ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపితే ప్రజలకు మాత్రమే కాకుండా దేవుడు కష్టాలు కూడా తీరుతాయి రాముడు ఇక్కడున్నాడు రాముడు భూములు పురుషోత్తపట్నం లో ఉన్నాయి భద్రాచలంలో మనిషీ చనిపోతే కనీసం అంత్య క్రియలు చేయడానికి కూడా స్థలం లేదు ఈ ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపితేనే భద్రాచలానికి భవిష్యత్తు ఉంటుంది కాబట్టి ఇకనైనా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిలు ప్రత్యేక చొరవ తీసుకొని భద్రాచలం ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించి వెంటనే ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో వీలైన త్వరగా కలపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది

# రోడ్డు భద్రతా వారోత్సవాలు

**కందుగుల గ్రామసభలో ప్రతిజ్ఞ కార్యక్రమం**
**ట్రాఫిక్ నియమాలు పాటిదాం,ప్రాణాలను కాపాడుదాం**
**హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి,గ్రామ ప్రజల ప్రతిజ్ఞ**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గంలి**



హుజురాబాద్ మండల కందుగుల,గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల గ్రామసభ సందర్భంగా ప్రజలు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుంటూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించుకోవాలని సంకల్పించారు.గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు ఈ సందర్భంగా ఇలా ప్రతిజ్ఞ చేశారు.రోడ్డు మీద ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటిస్తామని, సైకిల్ లేదా మోటార్ బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తామని, కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించామని తెలిపారు. అలాగే మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపబోమని మరియు తమ జీవితాన్ని, ఇతరుల జీవితాలను రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.అదేవిధంగా రోడ్లపై వడ్లు ఎండపోయడం,రాళ్లు లేదా ఇసుక కుప్పలు వేయడం వంటి ప్రమాదకర చర్యలు చేయబోమని గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అలాగే మైనర్ బైకర్లను అదుపులో ఉంచాలని సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్, పంచాయతీ కార్యదర్శి మధుకర్ , ఉప సర్పంచ్ సతీష్, గ్రామ పోలీసు అధికారి శంకర్,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు మంగళవారం రాయని గూడెం, సర్వాపురం, రేపు రాజుపేట, మల్లూరు గ్రామాల్లో 'ప్రజా దర్బార్' కార్యక్రమం.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మన దునియా,ములుగు జిల్లా: ఏప్రిల్ 13**

ములుగు మండలం రాయని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు, సర్వాపురం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ సాయంత్రం 6 గంటలకు, మంగపేట మండలం రాజుపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు, మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యం లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో ములుగు మండలంలోని రాయినిగూడెం సర్వపూర్, మంగపేట మండలం రాజుపేట మల్లూరు గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, నాలుగు గ్రామాలకు చెందిన ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్ పి, డి ఎఫ్ ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖ ల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత: ఏసీపీ మడత రమేష్!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఏప్రిల్ 13**



రోడ్డు ప్రమాదాలు తగ్గించ డం ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం గా తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా రు. ఈ నేపథ్యంలో ప్రజలు, వాహనదారులు రహదారి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, రామగుం డం ఏసిపి మడత రమేష్, అన్నారు. సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో 'అరైవ్–అలైవ్' కార్యక్రమం చేపట్టి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రామగుం డం ఏసిపి రమేష్, పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.అరైవ్ అంటే ఇంటి నుండి బయటకు ఎలా వెళ్లామోడ అలైవ్ అంటే అంతే సురక్షితంగా ఇంటికి రావడం అని తెలిపారు. మంథని మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామ ని,తెలిపారు. రోడ్డు ప్రమా దాలు అత్యధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు ప్రజలకు, రోడ్డు నిబంధనలపై అవగా హన కల్పిస్తూ ఆ ప్రమా దాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను అందరి బాధ్యత తీసుకుని ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. రాంగ్ రూటులో డ్రైవింగ్ మద్యం సేవించి వాహ నాలు నడపడం సెల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలను పూర్తిగా నివారిం చాలని సూచించారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించ వచ్చని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి రహిత ప్రాంతంగా మార్చేం దుకు చర్యలు తీసుకుంటు న్నామని డీసీపీ తెలిపారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐ కే,శ్రీనివాస్,పి మల్లయ్య గౌడ్, డి, వంశీకృష్ణ, టి, అనిల్ కుమార్, రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, గ్రామ స్తులు, యువత,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూ శాయంపేటలోని ప్రభుత్వ భూమిని రక్షించాలి,,

**గ్రీవెన్స్ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి,,**

**మన దునియా,న్యూ శాయంపేట: ఏప్రిల్ 13**



31 వ డివిజన్ న్యూ శాయంపేట కందుల బండ ప్రాంతంలోని సర్వే నెం,579 గల 7.20 ఎకరాల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుండి కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి కోరారు, ఈరోజు కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో వినతిపత్రం ఇచ్చిన అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేనటువంటి పేద ప్రజలను సమీకరించి ఆ భూమిలో గుడిసెలు వేయిస్తే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు మూడుసార్లు గుడిసెలను కూల్చివేశారు, ఒకసారి మొత్తం తగులబెట్టి నిలువ నీడ లేనటువంటి పేద ప్రజలకు ఆర్థికంగా తీవ్రమైన నష్టం కలిగించారని.అలాంటిది భూ కబ్జాదారులు అదే భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, ఆక్రమించి అమ్ముకుంటున్నారని,సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ గతంలో అనేకసార్లు కలెక్టరేట్ గ్రీవెన్స్ లో, స్థానిక కాజీపేట తహసిల్దార్ గారికి, అదనపు కలెక్టర్ గారికి, విన్నవించిన ఎవరు పట్టించుక పోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు, ఇదే అదునుగా భావించిన కొందరు భూకబ్జాదారులు ఆ భూమిలోకి అక్రమంగా చొరబడి ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నారని అట్టి ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి దాని చుట్టూ కంచె వేయించి భూ కబ్జాదారుల నుండి ఆ భూమిని రక్షించి ఇల్లు లేనటువంటి పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలోని ఇండ్లు లేనటువంటి పేద ప్రజలందరిని సమీకరించి ఆ భూమిలో ఇండ్లు వేయిస్తామని సిపిఎం పార్టీ చేసే భూ పోరాటంలో ఇల్లు లేని పేద ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చా రు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, పార్టీ నాయకులు కారు ఉపేందర్, రామంచ సారంగపాణి, కాదాసి రామస్వామి పాల్గొన్నారు,

# చెరుకూరు నుండి ఆర్లగూడెం వరకు మూడు కోట్ల రూపాయల తో సిసి రోడ్డు మంజూరు

**మన దునియా, వాజేడు, ఏప్రిల్,:13**



మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని చెరుకూరు నుండి ఆర్లగూడెం వరకు సిసి రోడ్ ఐటీడీఏ సహకారంతో సి ఆర్ ఆర్ నిధుల కింద మూడు కోట్ల రూపాయలు మంజూరు అయినవి ఈ రోడ్డు నిర్మాణం కోసం సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది చెరుకూరు సర్పంచ్ వాసం రాజబాబు కొబ్బరికాయ కొట్టి జెసిబి తో పని ప్రారంభించడం జరిగింది ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రజా ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది ఎన్నో ఏళ్లుగా రోడ్డు సమస్యతో బాధపడుతున్న చెరుకూరు చింతూరు ఆర్లగూడెం గ్రామ ప్రజల రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు ఈ రోడ్డు నిర్మాణం చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐ టి డి ఎ ఏఈ టి రామ్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ చెన్నం ఎల్లయ్య సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు వాత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగాసి రమేష్ తల్లడి నాన్న బాబు కాకర్లపూడి సత్యనారాయణ పాల్గొన్నారు

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం









**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**మన దునియా,వరంగల్ జిల్లా: ఏప్రిల్ 13**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతు న్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకం. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకపోవడం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు.అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.పోలీస్ జాగృతి బృందం , తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని, ప్రజల్లో అవగాహన పెంపొందించాయి.అంతకుముందు పోలీసుల ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో వరంగల్ కమిషనరేట్ పలు ప్రాంతాల్లో జరిగిన ఘోరమైనరోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ఏర్పాటు చేసి, సదరు వాహనం రోడ్డు ప్రమాదానికి గురి కావడానికి గల కారణాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే సామాగ్రి ని పోలీస్ అధికారులు ఎంఎల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లుకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, ఏఎస్పీ శుభం, ట్రాఫిక్ ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, సుజాత, టి.టి.సి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ, కేయుసి, సుబేదారి ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, రవికుమార్, రంజిత్‌తో పాటు పోలీసు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెన్సెస్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలి.

**మన దునియా,జోగులాంబ గద్వాల జిల్లా:ఏప్రిల్ 13**




జనాభా గణన 2027లో భాగంగా ఈ ఏడాది మొదట ఇండ్ల గణన పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సెన్సెస్ కు సంబంధించి అన్ని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్ లను గుర్తించడమే కాక మండల స్థాయిలో ఈనెల 18 నుంచి సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆశా, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో సెన్సెస్ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు సంబంధిత చార్జ్ అధికారులతో పాటు సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ టెలికాన్ఫెరెన్స్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**మన దునియా,ములుగు జిల్లా:రామచంద్రపురం:ఏప్రిల్ 13**

రామచంద్రపురం భూముల సర్వేలో ఏర్పాటు చేసే జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామ శివారు లోని రాజేశ్వరరావు పల్లె లో జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వే జరుగుతున్న తీరును, డేటా ఎంట్రీ, జియో కోఆర్డినేషన్ ఏర్పాటు పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం భూముల సర్వే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతో నిర్వహిస్తుందని జియో కోఆర్డినేషన్ ఏర్పాటు లో, సర్వే నిర్వహించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ విజయభాస్కర్ సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్షేమంగా వెళ్లి క్షేమంగా ఇంటికి రండి మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తున్నది

**మన దునియా , వాజేడు ఏప్రిల్ 13**

వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇంటికి రావాలని మీ రాక కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని పేరూరు ఎస్ సై కృష్ణ ప్రసాద్






తెలిపారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యకర్త లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్రమాదాలు తప్పించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సర్పంచ్ సెక్రెటరీ గారు గ్రామ ప్రజలు తో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది దీనిలో భాగంగా వాహనదారులు ఇన్సూరెన్స్ బండి కాగితాలు పొల్యూషన్ అన్ని తీసుకొని ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో చంద్రంపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి గ్రామ పంచాయతీ సెక్రెటరీ శృతి మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వార్డు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## కొత్త లుక్‌లో రామ్ చరణ్... 'ఎస్క్వైర్' కవర్‌పై పవర్‌ఫుల్‌గా గ్లోబల్ స్టార్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రఖ్యాత 'ఎస్క్వైర్ ఇండియా' మ్యాగజైన్ లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా మ్యాగజైన్, రామ్ చరణ్‌ను "ప్రస్తుత తరాన్ని ప్రభావితం చేస్తున్న గ్లోబల్ ఫోర్స్" అని, "భారతీయ సినిమాకు ఒక ముఖ్యమైన ముఖచిత్రంగా నిలిచారు" అని అభివర్ణించింది."రామ్ చరణ్ సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేస్తూ, ఆయన్ను మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో మా కవర్‌పై ఆవిష్కరిస్తున్నాం" అని ఎస్క్వైర్ ఇండియా తన కథనంలో పేర్కొంది. ఈ ఫోటోషూట్‌ను ప్రత్యేకంగా హాంకాంగ్‌లో నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ నుంచి స్వల్ప విరామం తీసుకుని ఆయన హాంకాంగ్‌లో జరిగిన ఈ ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. విశేషమేమిటంటే, 'పెద్ది' సినిమా కోసం మెయింటైన్ చేస్తున్న హెయిర్‌స్టైల్‌తోనే ఆయన ఈ షూట్‌లో కనిపించారు. దీంతో ఆయన లుక్‌పై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## మృణాల్ ఠాకూర్ కు నాగ్ అశ్విన్ కీలక సూచన

'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన మృణాల్ ఠాకూర్, తాజాగా అడివి శేష్ సరసన నటించిన 'డెకాయిట్' చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్, మృణాల్ నటనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆమెను భారతీయ చిత్ర పరిశ్రమలోని దిగ్గజ నటీమణులతో పోల్చారు.మృణాల్‌లోని నటనను, గ్రేస్‌ను అభినందిస్తూ.. గతంలో భారతీయ వెండితెరను ఏలిన స్మిత పాటిల్, మధుబాల వంటి లెజెండరీ నటీమణులు మృణాల్‌లో కనిపిస్తారని నాగ్ అశ్విన్ కొనియాడారు. "అంతటి గొప్ప నటీమణులు చాలా అరుదుగా ఉంటారు, మృణాల్ ఆ కోవకు చెందిన నటి" అని ఆయన పేర్కొన్నారు.కేవలం ప్రశంసించడమే కాకుండా, మృణాల్‌కు ఒక కీలకమైన సలహా కూడా ఇచ్చారు నాగ్ అశ్విన్. "నీవు చాలా గొప్ప స్థాయి ఉన్న నటివి. చిన్న చిన్న పాత్రలు లేదా ప్రాధాన్యత లేని సాధారణ క్యారెక్టర్లు చేసి నీ స్థాయిని తగ్గించుకోవద్దు. ఎప్పటికీ గుర్తుండిపోయే గొప్ప పాత్రలనే ఎంచుకో" అని ఆయన సూచించారు. ఒక అగ్ర దర్శకుడు బహిరంగంగా ఒక హీరోయిన్ కెరీర్ పట్ల ఇంతటి శ్రద్ధ చూపడం విశేషం. నాగ్ అశ్విన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, మృణాల్ అభిమానులు ఆమెను 'ఈ తరం మధుబాల' అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు.





# క్షేమంగా ఇంటి రండి..మీ కోసం మీ కుటుంబ ఎదురుచూస్తుంది





**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**మన దునియా,వరంగల్ జిల్లా: ఏప్రిల్ 13.**

వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు పాటిస్తూ క్షేమంగా ఇంటి రావాలని..మీ రాక కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకుగా నేటి నుండి ఈ నెల 18 తేది వరకు చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామంలో ఎల్కతుర్తి పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధి పాల్గోన్నారు. ఈ సందర్భంగా చింతల్ పల్లి గ్రామంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించి రీతిలో ఎర్పాటు చేసిన బైక్ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్, సెంటర్ జోన్ డిసిపి ధార కవిత, స్థానిక పోలీస్ అధికారులు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారులతో బైక్ ర్యాలీలో పాల్గోని గ్రామస్తులను ఉత్తేజపరిచారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయము అవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ పాల్గోని గ్రామస్తులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా నడపాల్సి వుంటుందని. ముందుగా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటంతో పాటు, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణించడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద భారిన పడకుండా హెల్మెట్‌తో రక్షించబడుతారని, అలాగే యువత అతివేగంగా వాహనాలను నడిపి మృత్యువాత పడవద్దని. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాలు ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నీళ్ళకు కారణమవుతున్నాయని. ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా వాహనంగా నడపటంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగివుండటంతో పాటు వాటిని అచరించాలని సిపి తెలియజేసారు. అనంతం చింతల్ పల్లి గ్రామంలోని వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి రావలని లేదంటే గ్రామంలో ప్రవేశం లేదని గ్రామ సభలో తీర్మానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీలు చేసారు. ఈ కార్యక్రమములో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, కాజీపేట్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఎస్.ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ చైర్మన్ సంతాజీతో ఇతర పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గోన్నారు.వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు పాటిస్తూ క్షేమంగా ఇంటి రావాలని..మీ రాక కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకుగా నేటి నుండి ఈ నెల 18 తేది వరకు చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామంలో ఎల్కతుర్తి పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధి పాల్గోన్నారు. ఈ సందర్భంగా చింతల్ పల్లి గ్రామంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించి రీతిలో ఎర్పాటు



చేసిన బైక్ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్, సెంటర్ జోన్ డిసిపి ధార కవిత, స్థానిక పోలీస్ అధికారులు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారులతో బైక్ ర్యాలీలో పాల్గోని గ్రామస్తులను ఉత్తేజపరిచారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయము అవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ పాల్గోని గ్రామస్తులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా నడపాల్సి వుంటుందని. ముందుగా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటంతో పాటు, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణించడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద భారిన పడకుండా హెల్మెట్‌తో రక్షించబడుతారని, అలాగే యువత అతివేగంగా వాహనాలను నడిపి మృత్యువాత పడవద్దని. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాలు ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నీళ్ళకు కారణమవుతున్నాయని. ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా వాహనంగా నడపటంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగివుండటంతో పాటు వాటిని అచరించాలని సిపి తెలియజేసారు. అనంతం చింతల్ పల్లి గ్రామంలోని వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి రావలని లేదంటే గ్రామంలో ప్రవేశం లేదని గ్రామ సభలో తీర్మానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీలు చేసారు. ఈ కార్యక్రమములో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, కాజీపేట్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఎస్.ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ చైర్మన్ సంతాజీతో ఇతర పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# త్రిష ఇంటికి బాంబు బెదిరింపు

చెన్నైలో ప్రముఖ నటి త్రిష కృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా పంపిన ఈ హెచ్చరికతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే... చెన్నైలోని తేనాంపేట్ ప్రాంతంలో ఉన్న త్రిష నివాసంలో బాంబు పెట్టినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతాన్ని తక్షణమే తమ ఆధీనంలోకి తీసుకుని, భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబ్ స్క్వాడ్ నిపుణులు రంగంలోకి దిగి ఇంటి లోపల, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయితే, ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు కేవలం ఒక తప్పుడు సమాచారం అని పోలీసులు ధృవీకరించారు. ఈ తప్పుడు బెదిరింపు ఈమెయిల్ ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక ఆధారాలను సేకరిస్తోంది. ప్రజల్లో భయాందోళనలు కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రముఖుల నివాసాలను లక్ష్యంగా చేసుకుని వస్తున్న ఇలాంటి బెదిరింపుల నేపథ్యంలో, చెన్నై పోలీసులు నగరంలోని సెలబ్రిటీల ఇళ్ల వద్ద నిఘాను పెంచారు. ఈ ఘటనతో త్రిష అభిమానులు కాస్త ఆందోళనకు గురైనప్పటికీ, అది వదంతి అని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com